త్రమరు కాబట్టి, ఆ బామ్మాలిప్పి లాటోరు కాబట్టి .... నువ్వనాతిలాంటి ఆ కోడలు పిల్లతో ఈడుసుకొస్తున్నారు కాని నాలాంటి దయితే ఈ పాటికి ఇటో అటో తేల్చేసుకోకపోనా పెద్దమ్మగోరూ! అయినా నా కెరిక లేదుగాని ఏటి నూనుకునండీ మన బుల్లెమ్మాయిగోరికంత గరవం ? తనంత వక్కానిముక్క లేదనా ? తన పుట్టింటోరు పెద్ద బాగ్గిమంతులనా ? తమరేటంటే అనుకోండిగాని పెద్దమ్మగారూ! సిన్నబ్బాయిగోరు బుల్లెమ్మగోర్ని మరీ నెత్తి కెక్కించేసుకుంటున్నారు చూడండి .... మా కోడలు ఉంది మరి. మా గుంటడూ ఉన్నాడు... ఇలా అద్దు దాటనిత్తాడా మరి ; మొన్న మాపటేల అది ఇలాగే నామీద ఇంతంత గుడ్లు సేసుకుని ఎగర బోయింది .... అప్పుడు మా గుంటడు ఏం సేసే డనుకున్నారు ?'

'ఏం చేశాడే? ఏం చేశాడే ?' అని ఆతృతగా అడక్కుండా ఉండలేకపోయింది రుక్మిణమ్మ. అదు సుకూ తల పైకెత్తింది.

'అలా తల కదిపేస్తే [illegible]

గోరూ ! సేతికొచ్చిన సేను ఎక్కడో కళ్ళిపోవాది. తలొంచుకు కూకోండి మరి ....' అని కోప్పడింది కాములు. కోప్పడుతూనే వినుక్కుంది.

"అయినా ఓ పంరచ్చనా వల్లకాదా ? ప్రతి నారం తను పోసుకున్నప్పుడు మీ తలనీ యింత నూని మక్కెడితే బుల్లెమ్మాయిగారి సేతు లడిపోతాయ కాబోలు .... నా నోరు సరిగా రాదు మరి ...' రుక్మిణమ్మ పెద్ద నిట్టూర్పు విడిచింది.

'అయ్యో రాత ! అంత అదృష్టం ఉంటే, ఇంత [illegible]

కఠినాత్మురాలు

14 వ పేజీ తరువాయి

ఏడుపెందుకూ ? వ—రే—లే .... జరిగింది చెప్పు. నీ కోడలు విన్నదిరిస్తే నీ కొడు కేం చేశాడే?'

'ఏం సేశాడా ? సిన్నబ్బోయి గోరిలా మంచో మంచే మంచుని, కూకోమంటే కూకుని ఓటం గాదు మరి. ఎక్కడ్నుంచో యింత పొడుగున సింత బరి కోటె పట్టుగొచ్చేడు. 'ఏటే! ఏటే! మా అమ్మతో పేలావుట ? మళ్లీ పేలు' అని సావగొట్టేసినాడమ్మ గోరూ .... ఒళ్లు పూనంపేశాడనుకోండి. కొట్టిన పోటు నేదు, కొట్టనిపోటు నేదు .... గొడ్డుని బాది నట్టు బాదేసినాడు .... బొట్టి ఏటయిపోతుందో నానెందుకు పెప్పేవ్రా బగువంతుడా అని ఎంత గిం గిల లాడిపోయిందో నా పేనం .... ఎంత సేపటికీ ఆగడే, ఎవరు సెప్పినా యినుకోడే .... 'అయ్యో! సచ్చి పోతుందిరా బాబూ' అని నానే అడ్డుకున్నాను.

'పావనీ .... ఇది నస్తే దీని బాబు అమ్మమ్మ మొగుడులాంటిది మూడోనాటికి ఇంకోర్తి ..... పెళ్లాం పోతే మరోర్తి వస్తుంది. తల్లి పోతే రాదు కదా !' అన్నాడు.

రుక్మిణమ్మ కళ్లు మిల మిల మెరిశాయి. అంత కంటె ప్రియమైన మాక్తీ, మధుర ప్రవక్తీ మరొకటి ఆమె కా క్షణాన తోచలేదు.

'అమ్మా! ఇంట్లో పాత కోటు ఏదయినా ఉంటే యిప్పించండి తల్లీ! బిడ్డడు సలిలో పొలంలోకి ఎల్ల లేకుండా ఉన్నాడూ !'

'బాగుందే. రామాయణంలో పిడకల వేటలా వేధన పాదా మవ్వానూ ... సరే. దానికేంలే. వెళ్లేటప్పుడు మరిచిపోకుండా అడుగు. వడేస్తాను గాని...ఏమిటే, ఏమిటి నీ కొడుకన్నది ... ఏదేదీ, సరిగ్గా చెప్పూ. నేను సరిగ్గా వినేలేదే ...... '

'అమ్మ కడుపు నలన తెలిసిన బిడ్డ తల్లీ! వాడు.... నా మాటే ఆడికి వచ్చె పెమాణం .... నామీద ఈగ వాలితే పాలు; ఇరుసుకు పడిపోతాడు. కట్టు కున్నది పోతే మూడ్నెమసాల్లో మరోర్తిని పిరాయింపు సేసుకోవచ్చు .... కన్నతల్లి పోతే మరి రాదుకదా ?'

'కానులగా!.... ఎంతదృష్టవంతురాలివే నువ్వా... ఏ కుల మయితేనేం, ఏ గుడిసెలో ఉంటేనేం .... ఏ బంగారు పూలతో పూజ చేశావో దేవుళ్లాంటి కొడు కుని కన్నావు. నవమాసాలూ మోసి కన్నందుకు నీ కొడుకు తల్లికి చెయ్యవలసిన గౌరవం చేసి ఋణం తీర్చుకున్నాడు ..... పెద్ద పెద్ద చదువులు చదువు కున్నామని .... వందలకి వందలు నెలకి కుమ్మరిస్తు న్నామని మీసాలు మెలేసే ఆడంగిరేకుల నవట లందరికీ ఒక్కమాటలో—సరిగ్గా ఒక్కటంటే ఒక్క ముక్కలో బుద్ధివచ్చేలా ఎంత చక్కగా చెప్పాడే కామలా! నీ కొడుకు !'

రుక్మిణమ్మ రెచ్చిపోయింది. చూస్తుండగానే ఆమె కంఠస్వరం హెచ్చిపోయింది. పాపాయికి పాలు కలుపుదామని వసారాలోంచి వంటింట్లోకి అప్పుడే వెళ్లింది గౌరి. 'ఇవాళ్టి పేపరేదీ ?' అంటూ మొహం కడుక్కుని అప్పుడే పెరట్లోంచి ఇంట్లోకి వస్తున్నాడు శేషగిరి. వాళ్ళు ఆ చుట్టుపక్కలే ఉన్నారని తెలియగానే రుక్మిణమ్మకి మరీ పట్ట పగ్గాలు లేకపోయాయి.

'ఊరుకోండి. వాళ్లు వినగలరు' అన్నట్టు సంజ్ఞ చేసింది కానులు.

'విననియ్యవే .... ఏం తలకొట్టి మొలేస్తారా ? మలమల మాడిపోతున్న, భగభగ మండిపోతున్న మాతృహృదయమనే అగ్నిపర్వతాన్ని ఎవరు ఎన్నా ళ్లని ఆపగలరే ? కష్టాలతో, రోగాలతో చితికి పోయిన మనను ఎన్నాళ్లని ఆగగలదే ! రక్తంలో రక్తంగా, కండలో కండగా ఎన్నో ఆశలతో, ఎంతో వేదనతో తొమ్మిది నెలలు మోసి .... చీమూ, నెత్తురూ ధారపోసి కని .... పెంచి, పెద్దచేసి .... మంచీ, చెడూ చెప్పి, మనిషిని చేసి, తల్లి కొడుకు కోసం ఎంతో త్యాగం చేసి అష్టకష్టాలు పడేది ఇందుకోసమే గదుటే ? 'అమ్మా, నాకోసం ఎన్ని కష్టాలు పడ్డావమ్మా' అనే మాటమాత్రం కృతజ్ఞతయినా చూపనివాళ్లు వాళ్లూ కొడుకేమిటే?

హ్యూలెట్స్ మిక్స్చర్
వాడి వెంటనే విముక్తి పొందండి

మీ వృత్తి కూర్చున్నచోటునుండి కదలనవసరం లేనిది. కాయకష్టం లేనిది అయితే మీరు తరచు జీర్ణశక్తి కోల్పోయి బాధపడతారు. ఎందుకలా బాధపడాలి? హ్యూలెట్స్ మిక్స్చర్ వెంటనే శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున మరక్షకమైన పూతగా నేర్పడి అందలి చిరాకు కల్గించు ఆమ్లసారములను నిస్సారముచేసి ఆహారము సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును.

హ్యూలెట్స్ మిక్స్చర్ పిల్లల జీర్ణాశయ బాధలను కూడా చక్కగా తనివేస్తుంది. అధికంగా వికేవనాలవుతుంటే వల్లమందు చేర్చిన హ్యూలెట్స్ మిక్స్చర్ను తీసుకోండి.

హ్యూలెట్స్ మిక్స్చర జీర్ణశక్తికి తోడ్పడును.

సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-1

JWT-CJH-1929

పెళ్ళాం అన్నది ఒకర్తి జతపడగానే .... ఇహ ప్రపంచంలో తన కొకడికే పెళ్ళయినట్టూ, మరెవరికీ పెళ్ళామే లేనట్టూ దానిలో లీనమయిపోయి, దాని కన్నెర్రకే గడగడ లాడుతూ కామాంధకారంలో కన్నతల్లిని కనిపెట్టనివాడు—వాడూ మనిషేనుటే ?

'కానులూ ! ఎంత వివేకవంతుడే నీ కొడుకు ! ఎంత చక్కగా చెప్పాడే ! పెళ్ళాం పోతే మరోర్తి ఒస్తుంది. తల్లి పోతే రాదుకదా ! తెలిసే అన్నాడో, జన్మజన్మల సంస్కారం వాడిచేత అలా పలికించిందో ఇంతకంటె సరియైన మాతృస్తవం లేదు. కేవలం కామతృప్తి కోసం నిర్దేశించబడిన భార్యకీ, నిష్కామురాలైన తల్లికీ ఎంత చక్కగా తేడా చూపించాడు నీ కొడుకు !'

* * *

గారికి యిక ఆ తరువాత మాటలు వినబడలేదు. ఆమె సహనం దెబ్బతినింది. ఆమె హృదయం గాయపడింది. ఆమెలో అతి సున్నితమైన భాగం ఏదైనా ఉందీ అంటే అది ఆనాటితో ముక్కలయింది.

అలా అని రుక్మిణమ్మగారినీ తప్పు పట్టలేం. ఆమె పెరిగిన వాతావరణమూ, ఆమె నమ్మిన విశ్వాసాలూ అటువంటివి. అన్నిటినీ మించి అందరి ఆడవాళ్ళలాంటిదే ఆమె. మొగవాళ్ళు ఆడవాళ్ళ మంచి కొన్ని ఆశించి పొందలేక ఎలా బాధ పడతారో, అలాగే ఆడవాళ్ళు కూడా తమ అధికారాల్ని సుస్థిరం చేసుకుందామని ప్రయత్నిస్తారు. అనురాగ మనేది అతి సున్నితమైన, సహజమైన అనుబంధమనీ దాన్ని 'క్లెయిమ్' చేసి రచ్చకీడుస్తే అందులో ఉన్న సరసతా, సొగసూ నాశనమవుతుందనీ వాళ్ళ ఊహకి అందని విషయం.

రుక్మిణమ్మగారికి వరసకి పెత్తల్లి అయిన మహాలక్ష్మమ్మగారు ఆమెకి ఒకసారి చెప్పిన సలహా అలాటిది మరి. 'చూడు రుక్కు తల్లీ ! .... నీకా ఒక్కగానొక్క కొడుకూ .... నీ ఆశలన్నీ వాడివల్ల తీరవలసిందే. మరీ .... కొత్త మెత్తగా ఉండేదీ, చెప్పిన మాట వినేదీ చెయిలోకువ బాగా ఉన్నదాన్ని నీ కోడలుగా ఎంచుకో. కొడుక్కి అందంలో, చదువులో, పనిపాటలలో, వయసులో ఈడూ, జోడూ అయిందా, లేదా అనే మాటకంటే తను చెప్పిన మాట వినేదా, కానిదా అనే మాటే అత్తకి ముఖ్యం .... చెయిదాటి పోయిందో ఇహ నీవల్ల కాదు .... '

నిజమే .... మహాలక్ష్మమ్మగారి కోడలు కూడా చెయిదాటిపోయిన మనిషే. అయితే ఆవిడ ఆ సంగతి చివరి రోజుల్లోనే గ్రహించగలిగింది. ఎప్పుడు గ్రహిస్తే ఏం గాక, ఆవిడ తన పగ తీర్చుకుని గాని కన్ను ముయ్యలేదు.

ఓసారి మహాలక్ష్మమ్మగారి కోడలు వెంకటరత్నాన్ని చూడ్డానికి ఆమె స్నేహితురాలు సీతామాలక్ష్మమ్మ వచ్చింది. మాటలో మాటొచ్చి ఆ పిల్ల అడిగింది.

'అదేమిటే రత్నం, యింకా చెవుల్ని ఆ రాళ్ళ దుద్దులు పెట్టుకు తిరుగుతున్నావ్—మీ ఆయనకి తాసీల్దార్గా అయిందిటగా. ఈపాటికి రవ్వల దుద్దులు చేయించమనూ .... '

'ఎందుకూ ? మా అత్తగారి చెవుల కున్నవి వజ్రాలివే.'

'మీ అత్తగారు నీ కెందు కిస్తుందే, కూతుఉండగా !'

'బాగుంది .... నీకంత బాగా తెలుసనుకున్నమాట .... ఆవిడ సవతి కూతురు తెలుసా ? అదీకాక, ఆవిడకీ ఈవిడకీ మధ్య వచ్చిగడ్డేస్తే భగ్గుమంటుంది ...'

'అలాగా ! ఓహో అందుకా, ఈమధ్య మీ అత్తగారికి జ్వరం వచ్చిం దగ్గర్నుంచి మరీ నువ్వు కంటికి రెప్పలా చూస్తున్నావనీ చెప్పుకుంటూంటే ఏమో అనుకున్నానే .... '

'లేకపోతే ? మిలమిల మెరిసే ఆ వజ్రాల మొహం చూసిగాని .... నల్లగా మసిబొగ్గుతో సమానమయిన ఆ కోతి మొహాన్ని చూసే నేను మోజుపడ్డాననుకున్నావా ? ఎంత వెర్రిదానివే !'

ఈ చివరి మాటలు మహాలక్ష్మమ్మ చెవిలో పడ్డాయి. అయితే దానికి తగ్గట్టు కోడల్ని కోడంప్రటేకం పెట్టకుండానే ఆమె మంచం ఎక్కేసింది. వాతం కమ్మి ఆమెకు మాట పడిపోయింది. అతి తొందరలోనే అవసానకాలం వచ్చేసింది. అయితే ఆమె ప్రాణం మాత్రం ఒక పట్టాన పోలేదు. బంధువులందరూ మంచంచుట్టూ చేరారు.

'మనస్సులో ఏదో కోరిక ఉండిపోయింది.... అది తీరుస్తే గాని ఆ జీవుడు పోడు' అన్నారు ఎవరో. ఆ కోరిక ఏమిటో ఎవరికీ అర్థంకాలేదు. ఆవిడ కళ్ళువిప్పి చూస్తూనే ఉంది. ఆఖరిదాకా

> కారులో వెళ్లే అలవాటు వుందన్న పెద్దమనిషి యీ మధ్య నడిచివస్తున్నాడని మాసిమిత్రుడు కారణమడిగాడు. కారులో నేను యిద్దరి కాళ్లు విరిచాను. నా కాళ్లు వాళ్లు విరిచేస్తాము నడవకపోతే నన్నాడు.
>
> రాజు (రాజాం)

ఆవిడకి తెలివి ఉండనే ఉంది. కాని ఆవిడ మాటాడనే లేదు.... కాళ్ళూ చేతులూ కదల్చలేదు. ఏం చేస్తేమన్నా ఆవిడ కళ్లలో తృప్తి కలగలేదు.

'ఒంటెడు బంగారమూ కొడుకు చదువుకే పెట్టింది .... వెర్రితల్లి ఎంత రుణపడిందో .... ఇంక ఒంటిని ఒక్క దుద్దుల జత మిగిలింది .... దాన్ని గురించే కాబోలు' అంది ఒకావిడ.

'వజ్రాల దుద్దులు తియ్యమన్నావా ?' గట్టిగా చెవిలో నోరెట్టి అరిచారు. ఆమె కళ్ళలో అంగీకారం కనపడింది. దుద్దులు తీశారు.

'ఇలా ఇవ్వండి .... అవి నాకోసమే .... అదే ఆవిడ ఉద్దేశం .... పాపం మా అత్తగారు ఎంత మంచివారో' అని ఆ దుద్దుల్ని ఆప్యాయంగా అందుకుంది వెంకటరత్నం. కాని మహాలక్ష్మమ్మగారు అయిష్టంతోనూ, అసహ్యంతోనూ ఉన్న శక్తి నంతటినీ కూడతీసుకుని ఒక్క మూలుగు మూలిగింది. దాన్తోనే ప్రాణం పోతుందనుకున్నారు అంతా.

'అదేమిటే ? చచ్చేదాకా ఒళ్ళు హూనం చేసుకుని చాకిరీ చేసిన కోడలికి కాదూ ఆ దుద్దులూ ? మరెవరికీ ?' అమ్మలక్కలందరూ బుగ్గలు నొక్కుకున్నారు.

దిగింది. ఆమెను చూస్తూనే మహాలక్ష్మమ్మ కళ్లల్లో కొత్త ధైర్యం వచ్చింది.

'ఆవిడకి దగ్గరవాళ్ళు యింకెవరున్నారు ? వజ్రాల దుద్దులు నీకోసమేనేమో చూడ అన్నారు ఎవరో. ఆవిడ పిన్ని కళ్లలోకి చూసిం అందులో 'పెట్టుకో తల్లీ' అన్న భావమే ఆమె కనిపించింది.

'పిన్నీ, ఈ దుద్దులు నేను తీసుకోనా ?' ఆమెకు వినపడేలా అరిచింది. అవునన్నట్టు చూసి మహాలక్ష్మమ్మగారు. ఆవిడ సవతి కూతురు దుద్దు తీసి పెట్టుకుంది. పదిహేనేళ్లయి కాపురం చేస్తు ఆడపిల్లని సవతి కూతురని గుమ్మంలోకి పి యింత పసుపూ, కుంకుమా యివ్వడం ఎర మహాలక్ష్మమ్మగారు ఆ వాడు ఆపిల్ల దుద్దులు పెట కుంటూంటే తృప్తిగా చూసింది. వెలవెలబోతు వెంకటరత్నం మొహంవైపు చూచి మొహం చిట్లి చింది.

అంతే.

ఆమె కాంక్ష తీరింది. ఆమె కన్ను మూసిం

అదిగో అంత పట్టుదల గలది ఆ మహాలక్ష్మమ గారు. ఆవిడ ఓసారి రుక్మిణమ్మగారి యిం కొచ్చిన సందర్భంలో యిచ్చిన సలహా యిదీ :

'చూడు రుక్కు తల్లీ .... ఇంటి తాళాలే కాద ఆఖరికి వంటింటి తాళాలయినా కోడలికి అ చెప్పకు. అధికారం చేతిలో పెట్టావా, బతికున్నాళ్ళూ ఏడ్చి మొత్తుకున్నా యిహ లాభంలేద. అది సబబు అయినా, కాకపోయినా కోడలు నీ మాట వినవలసిందే. ఆవిడ మనవల్నెత్తే అంత వయసొచ్చిందయినా 'అత్తగారూ! ఏంకూరొండమన్నారూ ? అని రోజూ విన్నడుగవలసిందే. కూరలవాణ్ణి పిల దానికి పిలిచినా దిగవలసివచ్చినా సరే, నీ 'అనుజ్ఞ' పొందితీరవలసిందే. ఈ నిబంధనలు ఈవాళ నువ్వూ, నేనూ పెట్టినవి కావు ... ఈవాడు కట్టుదిట్టాలు మనిద్దరం కూచుని నిర్ణయించినవి కావు .... ఏనాడో మన 'ఋషులు' ఇవన్నీ రా పెట్టేశారు.'

ఇలాంటివి ఉగ్గుపాలతో నేర్చుకుని అక్షరాల ఆచరణలో పెట్టింది రుక్మిణమ్మగారు. కళ్ళు తెర వని పిల్లిపిల్ల తల్లి కడుపులో తలదాచుకున్నట్లు ఆవిడ తను నమ్మిన సిద్ధాంతాల్నే సత్యంగా భగవ త్స్వరూపంగా నమ్మింది. అందుకనే ఆవిణ్ణీ తప్పు పట్టలేం.

* * *

ఇంట్లోకి రాబోయిన శేషగిరి పెరట్లోకి వెళ్ళి నూతి చప్టామీద కూచున్నాడు. అతని మనస్సంతా ఆదోలా అయిపోయింది. అతని కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. 'అమ్మా, నా కెందుకు పెళ్ళి చేశావు ?' అని బావురు మన్నాడు. చెంపలమీద కన్నీళ్ళు చొక్కాతో అద్దుకున్నాడు.

'నేను కాల్చిన సిగరెట్టుమీద సిగరెట్టుపొగ మేఘాలలా, నేను కొట్టిన బ్యాట్మెంటెన్ బాల్ అంత స్పీడుగా, నా జీవితం హాయిగా వెళ్ళిపోయేది. నే నేం పెళ్ళి చెయ్యమని నిన్ను ప్రార్థించానా ? అవసరం మాట దేవుడెరుగు; ఆదుర్దా అయినా ప్రకటించానా ? నేను ఒంటిగా, హాయిగా ఉంటే, కన్న తల్లివే, నీ కన్నే కుట్టిందా అమ్మా ?'

'బాబూ! ముసల్దాన్ని .... కాటికి కాళ్లు జాచుకున్నదాన్ని .... నువ్వు ఓ యింటివాడివయితే చూసి, మరీ కన్ను ముయ్యాలనుందిరా నాన్నా ... అన్నావు .... నువ్వూ, నీ పెళ్లామూ చిలకా గోరింకల్లా కాపురం చేస్తూంటే చూచి ఆనందించాలని ఉందిరా తండ్రీ అన్నావు ....

'నిజమేనా ? గుండెమీద చెయ్యి వేసుకు చెప్పు అమ్మా .... మేం కాపురం చేస్తూంటే నువ్వు చూచి ఆనందించావా ? కఠినమైనా, సత్యాన్ని బయట పెట్టవలసిందే .... నన ఒలా నుమ్మల్ని ఒకనాడయినా ఆనందించ నిచ్చావా ? నిజం చెప్పు... నిన్ను ప్రార్థిస్తున్నాను .... నిజం చెప్పు తల్లీ !

'ఇవాళ మాటే అడుగుతున్నాను .... వచ్చినంత శికార్లు అయిందనిపించి అన్ని శక్తులా అమ్ముకుని అలసిపోయి ఆఫీసునుంచి ఇంటికొచ్చాను. అదీ పనిపాటలతో విసిగుంటుంది; ఇద్దరం కలసి అలా ఏ షికారుకో వెడదామనుకున్నాను .... '

'.... ఎందుకొచ్చావా అని యిప్పు డనుకున్నేట్టు లేశావు !

'కన్న కొడుకుల సుఖానికి యింతగా అడ్డొస్తున్నామని, అడ్డు తెస్తున్నామనీ మీరు కలలో నయినా అనుకోడంలేదా ? మీరు లేకపోతే ఇల్లు దల్లుగా ఉంటుందన్న భయంకరమైన భావం మీరు మీ కొడుకులకు కలుగజేస్తున్నారనే విషయం మాటే నిజంగానే తెలియదా తల్లుల్లారా !'

ఎదురుగుండా తల్లిని అనలేనివి, అడగలేనివి కొందలకొద్దీ ప్రశ్నలు శేషగిరి తనను తనే—తన లోనే వేసుకున్నాడు. తన ఉద్దేశం ప్రకారం నిజానికి గౌరి నెమ్మదైన మనిషి. పది మాటలకు ఒక్క మాటయినా జవాబు చెప్పదు. ఆ మాటయినా అవు నవో .... కాదనో .... అంతే .... తన వనేదో తను వేసుకుపోతుంది.

'పైకలా ముంగిలా ఉంటుంది కాని .... అమ్మో అలాంటివాళ్లే కొంపలు తీసే రకం' అంటుంది అమ్మ. ఇంకెలా చావడం ?

'పోనిద్దూ నిన్నెదిరించలేదుకదా, నీతో వాదించలేదుకదా, పెద్దదానివి నువ్వే ఊరుకోరాదుటే' అని తను ఉండబట్టలేక ఎప్పుడేనా అంటే ....

'వేరే యింకెలా ఎదిరించాలి నాయనా. ఆ కళ్లు చిట్లించడం, ఆ మూతి విరవడం అంతకంటే వేరే ఏం కావాలి నాయనా ? అయినా పెళ్లాన్ని దార్లో పెట్టుకోలేని నాజెమ్మవి నువ్వూ నాకు చెప్పడమే మళ్ళా ?' ఇదిగో ఇదే వరస.

'అవుననదూ, కాదనదూ. ఎంత లోతున్న మని షయినా అవును. ఎంత గోతులు తీసే రకమయినా అవును .... ఇలాంటి కోడల్నిచ్చి నా కొంప తీశావా భగవంతుడా ! అయినా నిన్నని ఏం లాభంలే. మన బంగారం మంచిది కాకపోతే .... '

'ఏం చెయ్యమంటావమ్మా నీ కోడల్ని ? ఎంత సేపూ 'పెళ్లాం గీసిన గిరిని దాటలేని సన్యాసి' అనుకుంటారే కొడుకుల్ని, పెళ్లా మన్నది పశువు కాదనీ, దాన్ని బందిలి దొడ్డిలో పెట్టడం అంత సుళువు కాదనీ, పెట్టినా సుఖంలేదనీ మీకు తెలి యదా ? ....

కఠినాత్మురాలు

'ఇందులో నా తప్పు ఏముంది ?' అనుకున్నాడో శేషగిరి. అందుకనే శేషగిర్ని తప్పు పట్టలేం.

*   *   *

పోనీ గౌరిదేమో తప్పనుకుంటే ఆమె మన సులో అయినా అత్తగారికి అపకారం తలపెట్టేది కాదు. ఆమెను కంటికి రెప్పలా పెంచిన ఆమె తండ్రి నేర్పిన బుద్ధులు అటువంటివి. 'గౌరీ ! పుట్టింట్లో ఆడపిల్ల తప్పు చేసినా ఏమీ అనరు. అత్తింట్లో ఒప్పు చేసినా మెచ్చుకోరు. మీ అత్తగార్ని అత్తగారిలా కాక, నీ యిష్ట దైవాన్ని ప్రసాదించిన మాతృమూర్తిగా చూసుకో తల్లీ ...., భర్త స్త్రీలకు దైవమే. అయితే ఆ దైవాన్ని కన్న తల్లి దయ్యం కాబోదు కదా ! పుట్టినింటికీ, మెట్టినింటికీ కీర్తి తే తల్లీ.'

నాన్నని తల్చుకుని వెక్కివెక్కి ఏడ్చింది గౌరి.

'నే నింక ఆ మాటలు పడలేను .... ఆ కోత భరించలేను .... భరించి బతకలేను నాన్నా' అని పరితపించింది గౌరి.

'కన్నతల్లి పోతే మరి రాదు ! పెళ్లాం పోతే మరొకర్తె వస్తుంది !'

సినిమాకి వెళ్తూ ఒక సుందరాంగి కుక్కపిల్లను వెంటపెట్టుకుని వెళ్లింది. "కుక్కలు సినిమాలోకి రాకూడదు" అన్నాడు బుకింగ్ క్లార్కు. "అది సినిమా చూడదు లేవయ్యా! పుస్తకం చూస్తూ కూచుంటుంది" అన్నదావిడ కోపంగా.

ఎస్. బాలాజీ, (విజయవాడ)

ఆమె అభిమానం దెబ్బతింది .... తన స్థానాన్ని అంత తక్కువగా నీచంగా చూసుకోలేక ఆమె మనసు తిరగబడింది.

అంతేనా ? కట్టుకున్న ఆడదాని స్థానం అంత వరకేనా ? భార్య అనేది కేవలం భోగ్యకరమైన వస్తువేనా ? భార్యాభర్తల సంబంధం జన్మజన్మాల అనుబంధం కాదా ? చక్కగా, చల్లగా చూడ ముచ్చటగా జరిగే సంసారంలో పవిత్రతా, పరమార్థమూ లేవా ? సంస్కృతములైన మంత్రాలతో అగ్నిసాక్షిగా భర్త భార్యను స్వీకరించేది నీచమైన కోరికలను తీర్చుకునే వరకేనా ?

'ఇది పోతే దీని బాబు లాటిది మరొకర్తె' ఇంత అల్పప్రాయమైనదా అర్ధాంగి స్థానం ?

అంతకుముందు గౌరి అత్తగారి మాటలు పడ లేదని కాదు. కాని ఆ మాటలతో మాత్రం ఆమెలోని మార్దవం అంతా కరిగిపోయింది.

'ఈ మాటల్లా ఇక పడలేను.... ఈ ఇంట్లో యిక ఉండలేను .... ఈవిడ మొహం యిహ చూడలేను' అనుకుంది గౌరి. అనుకుంటూ నాలిక కరుచుకుంది.

'ఆయనకు తల్లిసేవ విధాయకం. ఆయనతో పాటు ఆయన యిల్లాలినైన నాకూను. కాని ఎంత కాలం భరించగలను ? ఇలా ఎన్నాళ్ళు బతుకుతాను ?' గౌరి చీర చెరగుతో కళ్లద్దుకుంటూంటే శేషగిరి లోపల కొచ్చాడు.

'నీకంత కష్టంగా ఉంటే నీకు తోచిందేదో జవాబు చెప్పకూడదూ ? ఏ మాటా తేల్చవ్ .... నీతో ప్రాణం విసుగెత్తి పోతోంది.'

మొగుడు కూడా తప్పే అనడం గౌరి భరించ లేక పోయింది.

'అవునండీ. తప్పంతా నాదే ... నేను బతకడమే తప్పు .... మీ అమ్మగారు నన్ను అనరాని మాట అనడం బాగుంది. మీకు అమ్మ ఒక్కర్తే.... నాలాటిది చస్తే, నాల్గో రోజుకి మరొకర్తె మీకు.'

శేషగిరి ప్రాణం అప్పటికే విసిగెత్తి ఉంది. తల్లి అన్న మాటలను గౌరి తనమీద ప్రయోగించడంతో అతనికి మరీ ఒళ్లు మండింది. ఏమంటున్నాడో అతనికే తెలియలేదు.

'నిజమే .... నా బాధలన్నీ నీలాటి తెలివితక్కువ దానివల్లనే .... నీలాటిది లేకపోయినా నాకు విచారం లేనిమాటా నిజమే .... మరో గడునుదాన్ని మరు క్షణంలో కట్టుకుంటాను' అనేసి ఆ గదిలోంచి వెళ్లిపోయాడు. ఇంకా పట్టు ఏదయినా ఉందీ అంటే అదీ తెగిపోయి హృదయం పూర్తిగా బద్దలవగా గౌరి కుప్పగా కూలిపోయింది.

ఆమె మనసు మరి కోలుకోలేదు !

ఇక ఆమెను ఏమని తప్పు పట్టగలం ?

*   *   *

ఇంట్లో అందరూ ఇలా బాధపడుతుండగా 'ఏదీ తప్పు చూపించమ్మా' అంటే చూపించే లాగా ముక్కుమీద వేలేసుకుని ఉయ్యాల్లో పాపాయి మాత్రం కేరింతాలు కొడుతున్నాడు !

*   *   *

మర్నాడు సాయంకాలం శేషగిరి ఆఫీసునుంచి వచ్చి బట్టలు మార్చుకుని గదిలో కూచుని ఉండగా గౌరి కాఫీ తెచ్చి యిచ్చింది. అతను వేరే పనిలో ఉండి వెంటనే గ్లాసు అందుకోలేదు. ఆమె అలా చెయ్యెత్తి ఎక్కువసేపు నిలబడలేక అక్కడ బల్ల మీద గ్లాసు పెట్టి చూస్తూండగానే పక్కనున్న కుర్చీ మీదకు ఒరిగిపోయింది. శేషగిరి ఆదుర్దాగా ఇటు తిరిగాడు. భార్య గెడ్డం పట్టుకుని పైకి ఎత్తాడు. కొన ప్రాణంతో ఉన్నట్టుంది మొహం... నోటిలోంచి వస్తున్నట్టుంది స్వరం.

'అదేం? అంత నీర్సంగా ఉన్నావ్ ? ఒంట్లో బాగులేదా ?'

'కొద్దిగా తల నొప్పిగా ఉంది. అంతే !'

శేషగిరి భార్య నెంపమీద చెయ్యివేసి చూశాడు. నెంప కాలుతూ ఉంది.

'అయ్యో, జ్వరం తగిలినట్టుందే .... బాగా ఎక్కువగా ఉన్నట్టుంది కూడాను .... జ్వరం ఎప్పు డొచ్చింది ? ... అమ్మా, అమ్మా !'

'ఏం బాబూ' అంటూ రుక్మిణమ్మ అక్కడి కొచ్చింది.

'గౌరికి జ్వరం వచ్చినట్టుందే .... '

'ఏమో బాబూ! ఏమయినా చెప్తుందా చేస్తుందా. నువ్వు రాగానే నీతోటే ఏనాటి టపా ఆనాడు అందించెయ్యకపోతే.... పోనీ సాటి ఆడకూతుర్ని ఇంట్లో ఒక్కర్తినీ బిక్కుబిక్కు మంటూ ఉన్నాను. నాతో చెప్తే కాలు కదపనిస్తానా ? తనకి ఒంట్లో కాస్త నలతగా ఉంటే నన్ను అసలు ఏపనీ ముట్టుకోనీయదు. ఒంట్లో బాగులేకపోయినా కోడలిచేత నానా చాకిరీ చేయిస్తోంది ఈ అత్తగారు అని అందరూ అనుకోవద్దూ....'

తల్లిని పిలిచినందుకు శేషగిరి తనమీద తనే విసుక్కున్నాడు....ఒంట్లో బాధ ఏమిటి ? కొంప లేచెను ఎంతుంది ? ఇలాంటి ఒక్క ప్రశ్న ఆమెనోటి వెంటరాదు. పైగా ఇదీ ధోరణి. తనేమైనా జవాబు చెబితే, మరింత వాగ్వాదంతప్ప కలిసొచ్చేది ఏమీలేదు. తల్లిని మింగెయ్యాలన్నంత కోపం తనలోనే దిగమింగి, శేషగిరి అక్కణ్ణుంచి లేచి వెళ్లిపోయాడు.

ఏడుస్తున్న పిల్లాణ్ణి ఉయ్యాల్లోంచి పైకి తీసింది రుక్మిణమ్మ.

'నీ ఏడుపూ' నా ఏడుపూ ఈ ఇంట్లో వినే వాళ్లెవరున్నార్రా వెర్రివెధవా! ఉన్నమాటకూడా పైకి గట్టిగా అనుకోడానికి లేదు. పాడుకొంప. పద' అంటూ వాణ్ణెత్తుకుని ఎదురింటికి పోయి కూచుంది. ఆవిడ వెళ్లగానే శేషగిరి లోపలికొచ్చాడు. కంచం వాల్చి అందిమీద పరుపు పరచాడు. మెల్లిగా గౌరిని లేవనెత్తి దానిమీద పడుకోబెట్టాడు.... శాలువ కప్పాడు. కొంత సేపటికి ఆమెకు నిద్రపట్టినట్టు తోచి వంటింట్లోకి వెళ్లాడు; పీటా, కంచం వేసుకుని వడ్డించుకున్నాడు. అతి దీనమయిన గౌరి మొహం అతనిముందు ప్రత్యక్షమైంది. కడుపు దేవేసి నట్లయింది.

'గౌరీ ! ఎవరో కాదు నేనే వేటగాణ్ణి. ఎవరో కాదు నువ్వే లేడిపిల్లవి. నీకంటె రెట్టింపు వయస్సున్న మా అక్కలిద్దరూ వేరింటి కాపురాలు హాయిగా వెలిగిస్తున్నారు. తనదీ అనిపించుకున్న ఇంట్లో తన చేత్తో మొగుడికీ, పిల్లలికీ యింత వండి వడ్డించడంకన్నా—ఆవిడ కోరే స్వర్గమూ, సౌఖ్యమూ లేదు.... ఎవరి ఆధిక్యతా, అధికారమూ లేని స్వేచ్ఛామయ జీవితం కట్టుకున్నదాని కనీసపు కోర్కె.... నాకు తెలుసు గౌరీ, నాకు తెలుసు....కాని నేనేం చెయ్యను ? ఏం చెయ్యలేనుకూడా....నాలాంటి 'అడకత్తెరలాంటి ఆడకత్తెరలో చిక్కుకున్న వాళ్లు' యింకా ఎంతమందో ఉన్నారనికూడా నాకు తెలుసు. అలా చేయడం నా కేమీ ఉపశమనం కాదు కూడా....పందొమ్మిదికూడా నిండలేదు నీకు. పాపిష్టివాణ్ణి నేను !'

శేషగిరి కంచంలో కన్నీటి చుక్కలు పడ్డాయి. చెయ్యి కడిగేసుకున్నాడు.

ఓ రాత్రివేళ గౌరికి తెలివొచ్చింది. శేషగిరి ఆ అలికిడికి లేచి బత్తాయిపళ్ల రసం తీసి ఇచ్చాడు.

'గౌరీ! నిజంచెప్పు.... నిన్న అమ్మ అన్నమాటల్ని నువ్వు పూర్తిగా మనసులో పెట్టుకు కూర్చున్నావు కదూ ? పిచ్చిదానివి కాకపోతే యిదేమైనా

కఠినాత్మురాలు

నీకు కొత్తా, చెప్పూ? అయినా ఆ యిచ్చకాలముండ కాసులో కర్తీ.... దాన్నీ మీరు గుమ్మంలోకి రానియ్యకుండా కట్టుదిట్టం చేస్తానుండు....'

'బాగుందండీ, మధ్య అదేం చేసింది ? నేనే, లేనిపోనివన్నీ మనసులోపెట్టుకుని ఒంటికి తెచ్చుకున్నాను. అనవసరంగా మీకు లేనిపోని యిబ్బందితెచ్చిపెట్టాను.... అక్కడ ఆఫీసులో ఆ చాకిరీయేకాక యింట్లోకూడా మీ రన్నీ చేసుకోవలసివచ్చింది. పైగా నా చాకిరీ ఒకటీ....' ఇలా పైకి గౌరి ఏదో మామూలుగా అలవాటయిన మాటలన్నీ మాట్లాడేస్తోంది. కాని లోపల మనసు అంతకుముందురోజున అత్తగారు అనిన అక్షరాలన్నీ నెమరు వేసుకుంటోంది.

'మీరు మీ అమ్మని విడిచి ఉండలేరు. అలా నేను ఉండమనను. అది ధర్మవిరుద్ధం.... కాని, గృహిణిగా నా స్థానాన్ని మీ అమ్మగారు ఆవంతయినా గుర్తించలేదు. పైగా ఏ నేరమూ ఎరగని నన్ను, ఏ పాపమూ చెయ్యని నన్ను.... ఇది ఉన్నా లేకపోయినా ఒకటే అన్నంత నీచంగా బహిరంగంగా

"ఇంతకీ నువ్వు వంట నేర్చుకున్న కారణం చెప్పావు కాదూ?" మిత్రుడు వండినవంట రుచిచూస్తూ అడిగాడు శేఖరం. "మా ఆవిడ కందకూర, బచ్చలి కూరా తప్ప మరోటి వండటం రాదని చెప్పేసింది" అన్నాడాయన.

రామారావు (రాచకొండ)

దూషించారు. ఆవిడ మాటలను సహించే శక్తి,క్షమించే శక్తీ, పోనీ, వినీవిననట్టు ఊరుకునే శక్తి నాలో చచ్చిపోయాయి.... ఆవిడే కాదు... అంతటి మాటలు ఆకారణంగా, అన్యాయంగా ఆవిడ నన్నంటూంటే మీరు అదేమని అడగలేదు. ఆవిడ లేనప్పుడయినా నన్ను పిల్చి అమ్మ తరఫున క్షమాపణ చెప్పుకో అక్కర్లేదు; అంతవరకు నేను ఆశించను గాని.... ఆవిడ చేసిందేమీ బాగులేదన్న మామూలు మాటయినా నాతో అనలేదు.... తప్పు నాదే అన్నట్టు మాట్లాడారు.నాతో మీకు ప్రాణం విసుగెత్తి పోతోందన్నారు. మీ బాధలన్నీ నా వల్లనే అన్నారు.... నేను లేకపోయినా మీకు విచారంలేదన్నారు— క్షణంలో మరోదాన్ని కట్టుకుంటానన్నారు !.... ఉన్న ఊరినీ కన్నవారినీ ఒదిలి ఆడది భర్తదగ్గరకొచ్చేది యిలాంటి మాటలు పడ్డానికేనా ? కట్టుకున్న మొగుడే కసిరి కొడితే మానుషంగల ఆడది భరించగలదా ?.... ఆఖరి ఆశకూడా అడుగంటిపోయింది.... లేదు. మీ గౌరి మీ కిక లేదు.... మీకు కావలసినది అదే కదా !'

* * *

రాత్రి తెల్లవార్లూ అయిదునిముషాలయినా గౌరికి నిద్రలేదు! తెల్లవారేసరికి ఆమె జ్వరం నూట నాలుగు ఉంది !

వారం రోజుల్లో గౌరిస్థితి ప్రమాదస్థాయి చేరుకుంది. ఎన్ని మందులిచ్చినా ఆమె కొంపలేవ కొంచెమైనా తగ్గలేదు సరిగదా ఇతర 'కాంప్లికేషన్లు కూడా వచ్చాయి. ఈ వారంరోజులూ శేషగిరి సెలవెట్టి యింటి పట్టునే ఉన్నాడు. ఇంట్లో వంట చాకిరీనాట అలా ఉంచి, పాపాయిని పట్టుకోవడ మరీ కష్టమయిపోయింది. వాణ్ణి చాలావరకు రుక్మిణమ్మగారే చూసేది.

వారం రోజుల్లో తల్లి, కొడుకులమధ్య అంతర మరీ ఎక్కువైపోయింది. శేషగిరి మాట్లాడి తల్లిమీద ఖస్సున లేస్తూఉండేవాడు.

'ఎలా ఉందిరా బాబూ దానికి ?'

'దాన్నే అడక్కూడదూ, ఏం నీక్కూదానికీ మాటల్లేవా ?'

'ఇవాళేమయినా కొంచెం నిద్రపట్టిందా ?'

'ఇన్నాళ్లకయినా ఆ మాత్రం కనుక్కోవాలనిపించిందన్నమాట... మెచ్చుకోవలసిందే.'

'ఇక అది బతికే ఆశ లేదా నాయినా ?'

'ఎందుకూ ? బతికి ఏం సుఖపడాలి గనక !'

ఇలాంటి జీతితంలో ఎప్పుడూ ఎరగని జవాబులతో రుక్మిణమ్మ మనస్తత్వం మారకపోయినా ప్రవర్తనమాత్రం చాలావరకు మారింది. ఆవిడక లోపలికి వెళ్లి కోడలికి సేవచేద్దామని మనసాకోరిక గలిగిననాడు కొడుకు ఆమెకు లోపలికి ప్రవేశమే లేకుండా చేశాడు. కోడలికి ఒంట్లో ఎలాఉంద తెలుసుకుందామని ఆవిడకి నిజంగా బుద్ధిపుట్టిన నాడు కొడుకు మళ్లీ మాటాడకుండా నోరు మూశాడు. వంటింట్లో పని అతి త్వరగా ముగించుకుని, పాపాయీ, పాలబుడ్డీ, తనూ ఆ గుమ్మంముందు హాజరయ్యేది. డాక్టరు బూట్లచప్పుడు వింటూనే ఆమె గుండె దడదడ కొట్టుకునేది. అతడు యివతలికి వచ్చేదాకా కళ్లన్నీ ఆ గుమ్మంమీదే ఉండేవి. ఇవతలికి రాగానే కూడావచ్చిన కొడుకుమొహం వెయ్యి కళ్లతో చూసేది. ఏమిటో అర్థంకాక గిలగిల కొట్టుకునేది. అయితే ఆ ముసలిదాని మనోవ్యధని భగవంతుడు ఆట్టేకాలం ఉంచలేదు. చీమ చిటుక్కుమనని ఒక కాళ రాత్రి సమయాన గౌరి మరి రాని చోటికి నడచిపోయింది !

* * *

గౌరి మరణవార్త మొదటిసారి విన్నప్పుడు రుక్మిణమ్మ ప్రతి రక్తబిందువూ చలించిపోయింది. తల దించి పాపాయిని గాని, దించిన తలఎత్తి కొడుకుని గాని ఎలా చూడ్డమో ఆమెకి అర్థంకాలేదు. అక్కర్లేదు. ఆమె తల ఎత్తకుండానే క్షోభించిన హృదయం పిడుగులు రాల్చింది.

'అమ్మా ! ఇప్పుడు యిల్లంతా నీదే ! యీ ఇంటికి ఏక ఛత్రాధిపత్యం నీదే! ఏలు తల్లీ, తనివితీరా ఏలు ! ఇక నీ ఆజ్ఞకి ఎదురులేదు....నీ మాటకి తిరుగులేదు.... కళ్లు చిట్లించడాలూ, మూతి విరుపులూ ఇక నీకు అడ్డం అగలవులే.... అంతా నాశనమయిపోయిన తరువాత ఈ శ్మశానానికి సర్వాధికారిణివి నీవేలే ...'

సర్వస్వం కోల్పోయిన సంక్షోభంలో శేషగిరి తల్లిని అనకూడని మాట అంటూ లేకుండా దులిపి

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.

పౌడర్లలోకెల్ల మేలైనది

రాజా టాల్కం పౌడరు
మంచి సువాసనగలది

మణ్యాం & కంపెనీ, బెంగుళూరు-20.

క్రింది చోట్లయందు లభించును:

బెజవాడ వెంకన్న & సన్సు, రాజమండ్రి. * పువ్వాడ పుల్లయ్య & సన్సు, విజయవాడ. * రామా ఏజెన్సీస్, నెల్లూరు. * రవి & కంపెనీ, 5వ. బందరువీధి, మద్రాసు-1. * సిటీ ఎంపోరియం, మాణిక్యమందిర్, కాకినాడ.

కఠినాత్మురాలు

మళ్ళగొట్టేశాడు. రుక్మిణమ్మ మనసులో ఎన్ని తుపానులు చెలరేగాయో గాని, వంచిన తల ఎత్తలేదు. కంటచుక్క కార్చలేదు.... ఉన్నచోట కదలలేదు.

'అమ్మా! నువ్వు కఠినాత్మురాలవమ్మా! పెళ్ళాం పోతే మరొకర్తె వస్తుంది. తల్లి పోతే రాదు కదా!' అని నువ్వే అన్నావు. నీ కోడలు ఒకడికి పెళ్ళాం. ఆ మాట నిజమే.... మరొకర్తెని, మరో మందభాగ్యురాల్ని మరుక్షణంలో నా మెడకు కట్టినా కట్టగల సమర్థురాలివి నువ్వు. కాదనను. కాని ఆ మాట అన్నప్పుడు నువ్వు ఒక్కమాట మరచిపోయావు. నీ కోడలు మరొకరికి తల్లికూడాను.... ఆ తల్లి మరి రాదు కదా, నువ్వన్నమాటే... నీ ఒళ్ళోనే ఉన్నాడు. మనవడు.... వాడికి తల్లిని తెచ్చి ఇవ్వగలవా? మాట్లాడవేం అమ్మా? నీ గుండె రాయి అయిపోయిందా అమ్మా?'

'లేదు; మా అమ్మగుండె రాయి అయిపోయింది అనుకుని ఉండును; పాపాయికి కనుక మనసంటూ ఉండిఉంటే. నిజమే, వాడి మాట కూడా కాదనడానికి లేదు. గౌరికి మనస్సు విరిగిపోయినదగ్గర్నుంచి తన గురించే తప్ప మరొకటి ఆలోచించాలన్న జ్ఞానం కూడా కోల్పోయింది. పాపాయికి కాస్త నలతగా ఉంటే చాలు; పంచప్రాణాలూ పోయినట్టు గాబరా పడిపోయేది. వాడు ఏ మంచం కిందైనా పాకి, ఒక నిముషం కనబడకపోతే చాలు; యిల్లంతా ఓ పంద మార్లు వెతికేది. వాడు కడుపునిండా పాలు తాగ నట్టు ఏమాత్రం అనుమానం తగిలినా చాలు; ఒక్క ముద్ద నోట్లో పెట్టుకోలేకపోయేది. ఎంతసేపూ పిచ్చి వెధవ! ఏ తలుపుసందున వేలెట్టేస్తాడో అని బెంగ.... ఎంతసేపూ కుర్రకుంకకి ఎవరు దిష్టి పెట్టేస్తారో అని బాధ.... నిజానికి అమ్మ అన్నీ దగ్గరుండి చెబితే గాని ఈ వెర్రి నాగమ్మలకి ఏం తెలుసునని? బోర్లా పడదామని ఎడంచెయ్యి మడచి ముందుకు పడేసుకుని పనసపండులాంటి ఒళ్ళు దాని మీద చేరుస్తారు. ఆ చెయ్యి తీసుకోలేరు. 'క్యారు క్యారు'మని ఇల్లెగర గొట్టేస్తారు. అమ్మొచ్చి ఆ చెయ్యి తియ్యాలి.... జానెడు దూరంలో ఉన్న 'దొండకాయని' అందుకోలేక ఆర్తనాదాలు చేసేస్తాడు. అమ్మొచ్చి అభయప్రదానం చెయ్యాలి.

ఆ బుగ్గలే బూరెలు. ఆ పెదములే రసగుల్లాలు. ఆ కన్నులే కాజాలు. అమ్మ ముద్దెట్టుకోని జాగా అబ్బాయి శరీరంలో లేదు.

'అంత అపురూపంగా లాలించిన, అంత అల్లారు ముద్దుగా పెంచిన నన్ను విడిచి ఎలా వెళ్ళగలిగావులమ్మా? అసలు పదిరోజులనుంచీ ఓ రోజు కోరోజు నీ కొడుకు పాపాయినంటూ నేనున్నాననే ఆలోచనే నీనుంచి దూరమయిందా అమ్మా? అయిదు నిముషాలు నన్ను వదిలేదానివికాదు....నేను గట్టిగా ఏడుస్తేకూడా వినిపించుకోనంతగా నీ మనసు అన్యాక్రాంతం అయిందా అమ్మా!

'అవును.... నాన్నమ్మను అనుకోడం దేనికి? నీ గురించితప్ప మరొకరి గురించి ఆలోచించలేనంతగా నువ్వు మారిపోయావు. నువ్వూ ఆడదానివే. నీ స్వార్థమే నిన్ను కాటువేసింది!'

పాపాయికి మనసంటూ ఉంటే, తప్పక ఈ మాటలు తల్లినడిగి ఉండును. అవును, గౌరి, కఠినాత్మురాలు!

★